
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 20 సెప్టెంబర్ 2025
పేజీలు : 12

# పర్యవేక్షణను పటిష్టంతో ఉత్తమ ఫలితాలు

**విద్యావిషయక కార్యక్రమాల అమలులో ముందుండాలి**

**మండలవిద్యాధికారుల సమీక్షలో ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 19 ,( ప్రజాజ్యోతి ).



రాష్ట్ర విద్యాశాఖ అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను పకడ్బందిగా అమలు చేసేలా కృషి చేయాలని ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి అన్నారు. నిర్మల్ విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు .విద్యాశాఖ సంబంధిత కార్యక్రమాల అమలులో అలసత్వం ఛేయ వద్దని సూచించారు.ఖాన్ అకాడమి, డిజిటల్ తరగతులు, టాస్ ఉల్లాస్ నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆన్ లైన్ లో పొందుపర్చాల్సిన విషయాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు . నాణ్యమైన విద్య అందేలా పర్యవేక్షణను పటిష్టం చేయాలని సూచించారు . ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న, అకౌంట్స్ అధికారి జ్ఞానేశ్వర్ మండల విద్యాధికారులు, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు .

# దివ్యాంగులకు అన్ని వసతులు సదుపాయాలు కల్పిస్తాం

**జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి జి రాధిక.**

నిర్మల్, సెప్టెంబర్ 19,(ప్రజాజ్యోతి)






నిర్మల్ జిల్లాలో ఈ రోజు భవిత కేంద్రం ఖానాపూర్ ను జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి జి రాధిక గారు సందర్శించారు.భవిత కేంద్రం ఖానాపూర్ లో దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పరిచి, వారితో మాట్లాడారు. దివ్యాంగ విద్యార్థులకు జిల్లా న్యాయ సేవ సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, తమ సమస్యలను తెలియజేయవచ్చని వారికి సూచించారు. దివ్యాంగ విద్యార్థులు దైవంతో సమానమని, తల్లిదండ్రులు వారి ఆలనా పాలన చూస్తూ చక్కని కార్యం నిర్వహిస్తున్నారని ఆమె కొనియాడారు. వారి అవసరాలను గుర్తించి, వారికి కావాల్సిన సదుపాయాల గురించి, వారి విద్యాభివృద్ధికి భవిత కేంద్రాలను సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు. వారికి అవసరమైన ఉపకరణాలు, వైద్య సేవలు అవసరమైన వారికి తమ సంస్థ ద్వారా అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా విలీన విద్యా సమన్వయకర్త శ్రీ ఎన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా విద్యాశాఖ ద్వారా దివ్యాంగ విద్యార్థులకు విద్యను అందించడంతోపాటు, వారికి అవసరమైన నగదు ప్రోత్సాహకాలు, ఉపకరణాలు కూడా జిల్లాలో గల భవిత కేంద్రాల ద్వారా అందిస్తున్నామని తెలియజేశారు. ఖానాపూర్ వైద్యాధికారి మాట్లాడుతూ వైద్యశాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయని, అందరూ వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ఆసుపత్రికి తీసుకువచ్చి అన్ని పరీక్షలు చేయించుకోవచ్చని వారు తెలిపారు. ఖానాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు పింఛన్ సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని, అవసరమైన వారు కూడా తమ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విలీన విద్య రిసోర్స్ పర్సన్లు లక్ష్మి, శంకర్ లు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 22 నుండి ఓపెన్ పదవ, ఇంటర్ పరీక్షలు

## జిల్లా విద్యాశాఖ అధికారి డి భోజన్న.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 19 ,( ప్రజాజ్యోతి ).



ఈనెల 22 నుండి 28 వరకు టాస్ పదవ, ఇంటర్మీడియట్ రాత పరీక్షలు నిర్మల్ లో నిర్వహించబడునని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి డి భోజన్న తెలిపారు. తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో జరిగే ఈ పరీక్షలలో పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల జుమ్మెరత్ పేట్ నిర్మల్ పరీక్ష కేంద్రంగా కలదని, అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్షలకు ప్రభుత్వ పాఠశాల ఇదిగాం నిర్మల్ పరీక్షా కేంద్రంగా కలదని వివరించారు. ఈ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మరియు పగలు 2: 30 నుండి సాయంత్రం 5:30 వరకు నిర్వహించబడతాయని వెల్లడించారు. ఈ పరీక్షలకు మొబైల్ ఫోన్ గాని ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. విద్యార్థులకు ఐదు నిమిషాలకు మించి ఆలస్యమైతే వారిని పరీక్ష కేంద్రంలోని అనుమతించబడరని తెలిపారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్లను తమ అధ్యయన కేంద్రాల ద్వారా గాని ,తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం వెబ్సైట్ ద్వారా గాని డౌన్లోడ్ చేసుకొని హాజరుకావాలని పేర్కొన్నారు. పరీక్ష రాసే ప్రతి విద్యార్థి హాల్ టికెట్ తో పాటు తప్పనిసరిగా ఏదైనా ఒక ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తీసుకొని పరీక్షకు హాజరు కావాలని వెల్లడించారు. ఈ పరీక్షల నిర్వహణ గాను చీఫ్ సూపరిండెంట్ లను, డిపార్ట్మెంటల్ అధికారులను, ఇన్విజిలెటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో పోలీస్ సిబ్బంది తో పాటు మెడికల్ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఉంటారని తెలిపారు.





# దయనీయంగా మారిన రోడ్డు పట్టించుకోని అధికారులు

నిర్మల్,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి ).

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కురానపేట్ నుండి ఎల్లపల్లి వెళ్లే దారి చాలా ప్రమాదకారంగా మారింది. ఆ వైపు నుండి వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. అధిక వర్షాల కారణంగా రోడ్డు గుంతలుగా మారాయి.ప్రతి నిత్యం పాలు, పెరుగు, కూరగాయలు అమ్ముకునే వారు కులీ పనులకు వెళ్లే వారు,వందల వాహనాలతో తిరిగే ఆ రోడ్డు ఆలా మారెసరికి వాహనదారులు నాన కష్టాలు పడుతూ నరకయాతన అనుభవిస్తున్నారు. వచ్చి పోయే వాహనదారుల భాద ఒకటే ఈ రోడ్డు కలెక్టర్ ఆఫీసుకి, ఎల్లపల్లి గ్రామానికి, స్కూల్స్ కి ఈ దారి వెంబడే వెళ్ళాలి అలాంటప్పుడు మేము ఏ విధంగా రోడ్డుపై ప్రయాణం చేయాలనీ వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఈ రోడ్డు సమస్యను మున్సిపల్ అధికారులు వెంటనే పరిష్కారం చూపి సరియైన రోడ్డు వేసి ప్రయాణికుల కష్టాలు తీర్చాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## అనవసర పోస్టింగులకు ఆకర్షితులు కావద్దు

## ఎస్సై రాహుల్ గైక్వాడ్

**కేజీబీవి కళాశాలలో భరోసా సదస్సు**




ఖానాపూర్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి )

అనవసర పోస్టింగులకు ఆకర్షితులై విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్నారని ఖానాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ రాహుల్ గైక్వాడ్ అన్నారు మస్కాపూర్ లో గల కస్తూరి బా పాఠశాల గర్ల్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన నిర్వహించిన భరోసా సెంటర్ద్వారా అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు వాట్సాప్ ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్లలో పోకిరీలు యువతను ఆకట్టుకునే విధంగా పోస్టింగులు పెట్టి సైబర్ నేరగాల్ల ఉచ్చులో పడి జీవితాన్నిపణంగా పెట్టి మోసపోయి ప్రేమ వ్యవహారంలో కుటుంబాలు నాశనం అవుతున్నాయని తెలిపారు పోక్సో చట్టం సైబర్ నేరలతోపాటు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు ముఖ్యంగా విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలనికోరారు ఈ కార్యక్రమంలో షీ టీం తో పాటు భరోసా సెంటర్ పోలీసులు ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు

## నూతన తహసీల్దార్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



సారంగాపూర్ సెప్టెంబర్ 19 (ప్రజాజోతి)

సారంగాపూర్ మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సంధ్యారాణి ని శుక్రవారం రోజు కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి మాజీ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ మాధవ రావు మాజీ అడెల్లి పోచమ్మ చైర్మన్ ఐయిటి చందు మాజీ సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి లక్ష్మీనారాయణ భూమేష్ సాయి కృష్ణ రాజేశ్వర్ రావు భూమేష్ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## అడెల్లి పోచమ్మ ను దర్శించుకున్న నూతన తహసీల్దార్ సంధ్యారాణి




సారంగాపూర్, సెప్టెంబర్, 19 (ప్రజాజోతి)

ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన సారంగాపూర్ మండల నూతన తాసిల్దార్ సంధ్యారాణి శ్రీ మహా పుణ్యక్షేత్రమైన అడెల్లి పోచమ్మ అమ్మవారి ని దర్శించుకున్నారు. వీరికి ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్,ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు.అడెల్లి దేవస్థానం గుడిలో మొదటిసారి వచ్చినందుకు తాసిల్దార్ సంధ్య రాణి కి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడెల్లి ఆలయ డైరెక్టర్లు బట్టు భోజన్న, ప్రభాకర్ గౌడ్,ముస్క నర్సారెడ్డి ఆలయ పూజారి సాయన్న తదితరులు ఉన్నారు.

## ఎస్.ఐ.ఆర్ నిర్వహణకు అధికారులు చర్యలు చేపట్టాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 19 ,( ప్రజాజ్యోతి ).



స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ హైదరాబాదు నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, నకిలీ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో చివరగా 2002 లో ఎస్ఐఆర్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్ఐఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ, పర్యవేక్షకులు తగినంత మంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, ఎస్ఐఆర్ నిర్వహణపై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి అవగాహన కలిగేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ నిర్వహణకు ముందుగానే ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ వివరాలను 2025 ఎస్ఎస్ఆర్ డేటా తో సరిపోల్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని

**కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 19 , ( ప్రజాజ్యోతి ).

జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంతాల పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, రహదారులు, భవనాల శాఖల ద్వారా మంజూరైన పనులపై సమగ్ర సమీక్ష జరిపారు. ఇప్పటికే చేపట్టిన పనుల పురోగతిని, అటవీ అనుమతుల మంజూరు స్థితిని వివరంగా అధికారుల వద్ద నుండి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతాల్లో ప్రాజెక్టులు అమలు చేయడంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు సమన్వయం అవసరమని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ, అటవీ శాఖలు కలసి జాయింట్ సర్వే చేపట్టి, భూవివాదాలు లేకుండా పనులను పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ సర్వే, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టాలని, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిబాను, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి బ్యాంకింగ్ పై అవగాహన కలిగి ఉండాలి

## లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్




నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 19 ,( ప్రజాజ్యోతి ).

ప్రతి విద్యార్థి బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహన కలిగి ఉండాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ సూచించారు. సోన్ మండలం వెల్మల్ బొప్పారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలశక్తి కార్యక్రమంలో భాగంగా బ్యాంకింగ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం మాట్లాడుతూ, జిల్లాలో బాలశక్తి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని, వాటిలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. విద్యార్థులు రోజువారీ బ్యాంకు లావాదేవీలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం వినియోగం, పాయింట్ ఆఫ్ సేల్ (పి.ఓ.ఎస్), ఐఎంపిఎస్, ఆర్టీజిఎస్, నెఫ్ట్ తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తరచూ సమీప బ్యాంకులకు తీసుకెళ్లి అక్కడి లావాదేవీలను ప్రత్యక్షంగా చూపించాలని, తద్వారా సైబర్ క్రైమ్ వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు వివిధ బ్యాంకుల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మత్తులు తక్షణమే ప్రారంభించాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 19 , ( ప్రజాజ్యోతి ).




జిల్లాలో ఇటీవలి కురిసిన భారీ వర్షాల కారణంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అనేక గ్రామీణ ప్రాంతాలు మాండల కేంద్రాలకు, జిల్లా కేంద్రానికి కలిసే రహదారులు గుంతలు పడటంతో, రవాణా అంతరాయం ఏర్పడింది. ప్రజలు రోజువారీ ప్రయాణంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దృష్టికి వచ్చిన వెంటనే, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష జరిపి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ బృందాలు ఇప్పటికే నష్టపరిహారం అంచనాలు వేసి, అత్యవసర మరమ్మత్తు పనులు ప్రారంభించాయి. రహదారులపై వర్షాల వల్ల ఏర్పడిన గుంతలను పూడ్చి, నీటి నిల్వలను తొలగించి, వాహన రాకపోకలు సురక్షితంగా సాగేందుకు తాత్కాలిక మరమ్మత్తులు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి మాండల, జిల్లా కేంద్రాలకు కలిపే ప్రధాన రహదారులకు ప్రాధాన్యం ఇచ్చి మరమ్మత్తు పనులు వేగవంతం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు తీసుకున్నాము. జిల్లాలో రహదారి సౌకర్యాల పునరుద్ధరణ చర్యలలో భాగంగా పలు మార్గాలలో తాత్కాలిక మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. నర్సాపూర్ %-% జి, కుస్లీ రోడ్ పై తాత్కాలిక పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. అలాగే అల్లంపల్లి రోడ్ కడెం మండల పరిధిలో రహదారి పునరుద్ధరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. అదేవిధంగా తానూర్ మండలంలోని తానూర్ నుండి ముగ్లీ రహదారి పై వరదల నష్టానికి తాత్కాలిక పునరుద్ధరణ పనులు చేపట్టడం జరిగింది. సంబంధిత శాఖల అధికారులు పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో రహదారులు శాశ్వతంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. అలాగే, ఇకపై వర్షాల ప్రభావంతో రహదారులు దెబ్బతిన్న చోట్ల వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యమైన రహదారులకు పర్మనెంట్ రోడ్డు రిపేర్ ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నాణ్యతపై తనిఖీలు. మాన్సూన్ సీజన్కు ముందే రహదారుల పరిస్థితి సమీక్షించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజల రవాణా సమస్యలు తొలగించడమే లక్ష్యమని, రోడ్ల మరమ్మత్తు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## డబుల్ బెడ్ రూమ్స్ కాలానికి విద్యుత్ స్థంభలా ఏర్పాటు

**కమిషనర్ సుందర్ సింగ్ కు సన్మానం**



ఖానాపూర్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి )

ఖానాపూర్ డబుల్ బెడ్ రూమ్స్ కాలానికి కరంట్ స్థంబాలు ఏర్పాటుచేసిన మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ను కాలనీవాసులు శుక్రవారం ఘనంగా సన్మానించారు కాలనీలో విద్యుత్ స్తంభాలు లేక వీధిలైట్లు వెలగక చీకటిమయమైందని కాలనీవాసులు తెలపడంతో స్పందించిన కమిషనర్ పాత కొత్త స్తంభాల నన్నింటిని కాలనీ ఇరువైపులా అమర్చి కరెంటు ఇవ్వడం పట్ల కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు రానున్న దుర్గామాత బతుకమ్మ పండుగలకు వెల్తురు ఇవ్వడం పట్ల మున్సిపల్ కమిషనర్ సిబ్బందికి అభినందనలు కాలనీవాసులు తెలిపారు కాలనీ అంతా స్తంభాలు లేక కనెక్షన్స్ లేక చీకటిమయం కాగా కమిషనర్ పట్టణంలోని పాత కొత్త స్తంభాలను పంపించి బిగించడం వల్ల వాటికి విద్యుత్తు కనెక్షన్ తో బల్బులు వెలిగించుకుని అవకాశం కలిగిందన్నారు

## హెూరాహెూరీగా సాగిన పాఠశాల విద్యార్థుల ఎన్నికలు





సారంగాపూర్, సెప్టెంబర్, 19 (ప్రజాజోతి)

సారంగాపూర్ మండలంలోని చించోలి (బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల పైన అవగాహ కోసం పాఠశాల ఉపాధ్యాయులు ఎన్నికలు జరిపించారు. ఈ ఎన్నికలో విద్యార్థుల తమ ఓటు హక్కు వినియోగించుకుని తమ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. హెూరాహెూరీగా సాగిన ఎన్నికలలో హెడ్ బాయ్ గా గెలుపొందిన పల్లెర్ల రాఘవ, హెడ్ గర్ల్ షేక్ అలీమా లకు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిందర్ రాజు ,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు , %ఎణజ% అధ్యక్షులు కే .పోశెట్టి , మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ ,%ూవీజ% డైరెక్టర్ అహ్మద్ ముక్తార్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ షెఫిక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీలత లక్ష్మన్ గ్రామ పెద్దలు పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు ఎలాంటి గ్రహణాలు లేవు





నిర్మల్ ,సెప్టెంబర్19( ప్రజాజ్యోతి )

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈనెల 21న అమావాస్య రోజున మన దేశంలో ఎలాంటి గ్రహణాలు లేవని వట్టి పుకార్లను నమ్మవద్దని నిర్మల్ వైధిక బ్రాహ్మణ సేవా మండలి ఒక ప్రకటణలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్ వైధిక బ్రాహ్మణోత్తములైన ఓరుగంటి గుణవంత్ రావు ,ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ లు మాట్లాడుతు ఈ అమవాస్య రోజున మనకు ఎలాంటి గ్రహణాలు లేవన్నారు. అనవసరంగా పలు యూట్యూబ్ చానల్లు ప్రజలను గ్రహణాల పేరుతో భయబ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాభోయే పాల్గున మాసం అనగా మార్చి 3న చంద్ర గ్రహణము ఉంటుందని ,అంతే కానీ మరెప్పుడూ ఈ సంవత్సరం ఏ గ్రహణాలు లేవనీ వారు సూచించారు. గర్భిణీ స్త్రీలు ఎలాంటి అపోహలు పెట్టుకోరాదని వారు తెలియచేశారు. అలాగే ఆచార్య కళ్యాణ్ మాట్లాడుతూ ఈ నెల 22,సోమవారం నుంచి ఆశ్వీయుజ మాసం ప్రారంభమౌతుందని దానితో 22,సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు కూడ ప్రారంభమవుతాయని ఆచార్య కళ్యాణ్ తెలిపారు. అయితే ఈ నవరాత్రులలో ప్రతిసంవత్సరం వలె కాకుండ ఈ సంవత్సరం 11రోజులు ఉంటాయని తెలియచేశారు. ఈనెల 29,సోమవారం న మూల నక్షత్రం సరస్వతీ అమ్మవారి జన్మనక్షత్రం ,30,మంగళవారంన దుర్గాష్టమి అలాగే వచ్చే నెల అక్టోబర్ 1 ,బుధవారం మహర్నవమి ,2,గురువారం రోజున విజయదశమి ,దసర పండుగ అని ప్రజలు ఇవి గమనించి పండుగలు జరుపుకోవాలని ఆచార్య కళ్యాణ్ వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బ్రాహ్మణోత్తములైన సిర్గ రాఘవేందర్ శర్మ ,పట్వారి గోపాలకృష్ణ ,గాడిచర్ల గౌతమ్ శాస్త్రి ,గాడిచర్ల రవి చంద్ర శాస్త్రి ,నాలం వెంకటరమణ జ్యోషి ,నాలం పవన్ జ్యోషి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మోర్చా ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు

**ప్రధానమంత్రి మోడీ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు**




నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 19 ,( ప్రజాజ్యోతి ).

ప్రధానమంత్రి మోడీ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఈరోజు నిర్మల్ పట్టణంలోని విజయ హై స్కూల్లో పిల్లలకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రజిని వైద్య జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేలు మంగ మరియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆడెపు లలిత మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సామ భూలక్ష్మి మరియు బిజెపి సీనియర్ నాయకులు ఆడెపు సుధాకర్ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి మరియు స్కూల్ యాజమాన్యం పాల్గొనడం జరిగింది.

## మహిళా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ అవసరం



నార్నూర్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)

మహిళా ఆరోగ్య పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్త్రీ స్త్రీ నిపుణులు వైద్యులుసుజాత రిమ్స్ అన్నారు. నార్నూర్ పద్ది లో 45 మంది గర్భిణీ వైద్య%శీ% చేసారు ముగ్గురు రిమ్స్ రెఫెర్ల్ చేసారు ఈ కార్యక్రమం లో ఆమె స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రత్యేక శిబిరాలను ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ శిబిరాలను ప్రతి మహిళ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమెను సూచించారు. మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా పోషణ కిట్లను పంపిణీ చేశారు. పోషణకిట్లకు పంపిణీ చేశారు ఆశ్రమ బాలిక పాఠశాల లో టిబి ఎక్రే క్యాంపు నిర్మించడం జరిగింది అందులో 141 మంది పిల్లలు కు పరీక్షలు మరియు సి.బి.పి రక్త పరీక్షలు 48 మంది పిల్లలు కు చేసారు ఈ ఈకార్యక్రమములో సైదులురాంబాబు జితేందర్ రెడ్డి సిహెచ్ఓ లక్ష్మీ హెచ్ ఈ ఓ తులసిదాస్, పి హెచ్ ఎన్ సుశీల, హెల్త్ సూపర్వైజర్ చౌహాన్ చరణ్ దాస్, ధను సార్, వార్డన్ సుభాష్, ఎస్ టి ఎస్ లక్ష్మణ్, శ్రీనివాస్,ఏ ఎన్ ఎం షీలా, రాధా, ఎల్, టి,లావణ్య, ఉషా, గోవింద్ పాలుగున్నారు

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం




కడెం:సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):

మండలం లోని పెత్తర్పు మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు అల్లాడి స్వామి ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా శుక్రవారం పెత్తర్పు పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అల్లడి స్వామిని స్థానిక పాఠశాల హెచ్ఎం గంగారాం, పంచాయతీ సెక్రటరీ, మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పోషకులు, గ్రామస్థులు తదితరులున్నారు.

## గౌడ కులస్తుల ముందస్తు అరెస్టులు




లక్ష్మణ చాంద, సెప్టెంబర్19 (ప్రజా జ్యోతి)

ఇటీవల ఆర్మూర్ మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తుల పై వీడిసి ముసుగులో దాడిని ఖండిస్తూ శుక్రవారం రోజున గౌడ కులస్తుల సమావేశం ఏర్పాటు చేయడంతో మండల గౌడ కులస్తులను లక్ష్మణ చాంద పోలీసులు ఏఎస్ఐ నారాయణరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ లు వారిని శుక్రవారం రోజున ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వీరిలో దశ గౌడ్, గంగాధర్ గౌడ్,లింభాగౌడ్, ఈశ్వర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు.

## ఘనంగా మాజీ డిప్యూటీ స్పీకర్ భీంరెడ్డి 32వ వర్ధంతి

లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)





మండలంలోని ముని పెల్లి గ్రామంలో శుక్రవారం రోజున మాజీ డిప్యూటీ స్పీకర్ అయిండ్ల భీమ్ రెడ్డి 32వ వర్ధంతిని గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహానికి, చిత్రపటానికి ఆయన కూతురు డాక్టర్ స్వర్ణ రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆయా గ్రామాలలో ప్రజలు భీమ్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీమ్ రెడ్డి ప్రఖ్యాత న్యాయవాదిగా పనిచేసి అప్పటి తెలుగుదేశం పార్టీ స్థాపించిన నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీలో చేరి నిర్మల్ ఎమ్మెల్యేగా విజయాన్ని సాధించి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో నాదెండ్ల భాస్కరరావు మంత్రివర్గంలో పౌరసరఫరాల శాఖ మంత్రి గా, డిప్యూటీ స్పీకర్ గా పదవులను నిర్వహించి నిర్మల్ అభివృద్ధికి కృషి చేశారని ఆయన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని గ్రామస్తులు కొనియాడారు.అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాల విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముని పెల్లి, మల్లాపూర్, మాచాపూర్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేజీబీవీ వర్కర్ల వేతనం పెంచాలని 22న చలో హైదరాబాద్

లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 19 ( ప్రజా జ్యోతి)



కేజీబీవీ వర్కర్ల కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 22న చలో ఎస్టిడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల కస్తూర్బా గాంధీ విద్యాలయాల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కవిత, టి యు సి ఐ జిల్లా సహకార దర్శి ఎస్ గంగన్న అన్నారు. విద్యార్థులకు అనుగుణంగా పోస్టులను భర్తీ చేసి కనీస వేతనం 26 వేల రూపాయల తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న నిర్వహించే కార్యక్రమానికి వర్కర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ సిబ్బంది చుక్కమ్మ, లావణ్య, రేణుక, సవిత, మంజుల, సుశీల, సైదా బేగం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయండి

లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)



లక్ష్మణ చాంద, మామడ మండల కేంద్రాలలో ఈ నెల 22 న నిర్వహించే బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మామడ మాల, బహుజన కమిటి శుక్రవారం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ మండలంలోని లక్ష్మణ చాంద, మల్లాపూర్,చామన్ పెల్లి,చింతల్ చాంద,పార్ పెల్లి,ధర్మారం, తిరుపెల్లి, పొట్టపెల్లి, వడ్యాల్, కనకాపూర్,పీచర,బాబాపూర్,నర్సాపూర్,బోరిగాం తదితర గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. అందుకు సంబందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్ర మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి విగ్రహ ఆవిష్కరణ చేయనుండగా,ప్రత్యేక ఆహ్వానితులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు,విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి,రామారావు పటేల్,వెడ్మ బొజ్జు,ఎంపీ గేడం నగేష్,గౌరవ అతిథులుగా కలెక్టర్ అభిలాష అభినవ్,ఎస్పీ జానకి శర్మిళ లు హజరుకానున్నారని తెలిపారు. కాబట్టి ఆయా గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక సుధాకర్,దేవొల్ల మధుకర్,కప్పకంటి సురేష్,అలుగునూరి నరేంధర్,సుధర్శన్,రాజేశ్వర్ తదతరులు పాల్గొన్నారు.

## శితిలమైన పాత హై స్కూల్ నేటి కళాశాల భవనం కూల్చి పూనర్ నిర్మించాలి

ఖానాపూర్ సెప్టెంబర్ 19( ప్రజా జ్యోతి )




గత అర్ధ శతాబ్దం పైన నిర్మించిన నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ పాత హైస్కూల్ నేటి జూనియర్ కళాశాల భవనం శిథిలం అయిపోయింది ప్రమాదాలు వాటిల్లకముందే దాన్ని కూల్చి నూతన భవన నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు గత అనేక సంవత్సరాల నుంచి కొత్త భవన నిర్మించాలని హైస్కూల్ కళాశాల అధ్యాపకులు ప్రభుత్వానికి ప్రజా నాయకులకు వినతిచినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి ఇటీవల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో ఒక భవనం కూలిపోవడంతో పట్టణ ప్రజలు ఈ కళాశాల భవనం కూడా ఎప్పుడు కులు తుందోనని భయపడుతున్నారు ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత విద్యాధికారులు వెంటనే భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు లిప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల నార్నూర్




నార్నూర్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)

బతుకమ్మ పండుగ బతుకమ్మ తెలంగాణ మరియు తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో మహిళలు జరుపుకునే ఒక పూల పండుగ బతుకమ్మ,అంటే తల్లి దేవత, బ్రతికి రా, అని తెలుగులో అర్థం ఈ పండుగ ప్రకృతి నీరు మరియు మానవుల మధ్య ఉన్న సంబంధాన్ని తెలియజేస్తుంది మరియు ఇది తెలంగాణ సంస్కృతికి ఒక చిహ్నం బతుకమ్మ పండుగ యొక్క కొన్ని ముఖ్య విషయాలు,, సమయం ఈ పండుగను దుర్గా నవరాత్రుల సమయంలో సాధారణంగా సెప్టెంబర్ వర్షాకాలం ముగిసిన తరువాత తొమ్మిది రోజులు పాటు జరుపుకుంటారు.ఇది మహాలయ అమావాస్యంతో మొదలై దసరాకు రెండు రోజులు ముందు సద్దుల బతుకమ్మ లేదా పెద్ద బతుకమ్మతో ముగుస్తుంది..ఆ తరువాత బొడ్డెమ్మ అని ఏడు రోజులు పండుగ వస్తుంది. ప్రాముఖ్యత: బతుకమ్మ పండుగ ప్రకృతికి కృతజ్ఞతలు చెప్పడానికి మరియు ఆరోగ్యం కోసం ప్రార్థించడానికి జరుపుకుంటారు. ఇది ఇస్త్రీత్వాన్ని కూడా తెలియజేస్తుంది మరియు జీవిత ప్రధాన మరియు బంధాలను పంచుకోవడానికి మరియు యువతరానికి సంప్రదాయాలను అందించడానికి ఒక అవకాశాన్ని ఇస్తుంది. నార్నూర్ ప్రభుత్వ గిరిజన విద్యార్థినులు ఈరోజు ముందస్తు బతుకమ్మ పెద్ద మొత్తంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాదవ విట్టల్ అడే విశ్వనాథ్ పిడి, వార్డెన్ వనిత, ఉపాధ్యాయులు శంకర్, రాజేశ్వర్, వసంత్, సూరత్ సింగ్, రాజశేఖర్,ప్రకాష్, రాజ్యలక్ష్మి విజయ, గంగా సరిత పాఠశాల విద్యార్థినిలు నృత్యాలు చేస్తూ అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మను దగ్గర్లో ఉన్న విజయనగరం చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది.

## ఖానాపూర్ మండలంలో 18 మందిమండల ఉత్తమ ఉపాధ్యాయులు




ఖానాపూర్ సెప్టెంబర్ 19( ప్రజా జ్యోతి )

ఖానాపూర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో నిబద్ధతతో ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తున్న 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంఈఓ సంధ్యారాణి ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను అందజేశారు శుక్రవారం మధ్యాహ్నం ఎంపీడీవో కార్యాలయంలోఉత్తమ ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమం జరిగింది ఇందులో ఎంఈఓ సంధ్యారాణి తో పాటు డిపిఓ శ్రీనివాస్ ఎంపీడీవో రత్నాకర్ రావు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారుఇందులో పి జ్యోతి జెడ్ పి ఎస్ ఎస్ (జి) ఖానాపూర్ ఆర్ శంకర్ జెడ్ పి ఎస్ ఎస్ సత్తనపల్లి పి నారాయణ జెడ్ పి ఎస్ ఎస్ బీర్నంది అలియా సుల్తానా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఖానాపూర్ ఎస్. డి ఫర్హాజ్ జెడ్ పి ఎస్ ఎస్ మస్కాపూర్ జె.లక్ష్మణరావు జెడ్ పి ఎస్ ఎస్ మస్కాపూర్ వి. శ్రీనివాస్ జెడ్ పి ఎస్ ఎస్ సత్తెనపల్లి వి. సుదర్శన్ జెడ్ పి ఎస్ ఎస్ పాత ఎల్లపూర్ డి. శ్రీనివాస్ జెడ్ పి ఎస్ ఎస్ సూర్జాపూర్ సి.హెచ్ బాపయ్య ప్రాథమిక పాఠశాల సింగపూర్ పి. శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ
పి. హారిక ప్రాథమిక పాఠశాల ఒడ్డెవాడ ఎల్లాపూర్
జె. సునీత ప్రాథమిక పాఠశాల గోసంపల్లి
జె. సులోచన ప్రాథమిక పాఠశాల బావాపూర్ ఆర్
టి. రోజా ప్రాథమిక పాఠశాల రాజుర
అజ్రా ఫిర్దోస్ ప్రాథమిక పాఠశాల సుభాష్ నగర్ఉర్దూ
ఎస్. కె. ఫజిల్ ప్రాథమిక పాఠశాల కొత్త వాడ సూర్జాపూర్
ఎల్ . తిరుమలేష్ ప్రాథమిక పాఠశాల కొలంగూడ తదితరులున్నారు

## నార్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యులను నియమించాలని

**బీజేపీ మండల అద్యక్షులు బిక్కు రాథోడ్ ఆమరణ నిరాహార దీక్ష**

నార్నూర్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)



మండల కేంద్రము లో ఉన్న 30 పడకల సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలపై బీజేపీ మండల అద్యక్షులు బిక్కు రాథోడ్ ఆమరణ నిరాహార దీక్ష కి సిద్ధం అయ్యారు కార్యక్రమానికి తేదీ 23 మంగళవారం నుండి చేయనున్నట్లు తెలిపారు.వాస్తవానికి డాక్టర్ ల కోరత ఇక్కడ ఉన్న సమస్యలు ప్రజలకి అనేక ఇబ్బందులకు గురవుతున్న నేపత్యం లో భారీ సంఖ్యలో జనాలు మద్దతు పలకాలని విన్నపం

## వంగిన బస్సు తప్పిన ప్రమాదం

లోకేశ్వరం సెప్టెంబర్ 19( ప్రజాజ్యోతి)



నిత్యం ప్రయాణికులతో ప్రయాణించే ఆర్మూర్ డిపో బస్సు ఒక్కసారిగా వంగడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ నుండి వయా అబ్దుల్లాపూర్ ముధోల్ బాసర నందిపేట మీదుగా ఆర్మూర్ కు వెళ్లే బస్సు ఒకసారిగా లోకేశ్వర్ మండలంలోని వాస్తాపూర్ గ్రామానికి దాటిన కొద్ది దూరంలోనే ఎదురుగా వస్తున్న టిప్పర్ వాహనాన్ని తప్పించబోయి పక్కకు తీసుకోగా రోడ్డు బాగా లేనందున మొరం పోసిన దాంట్లో దిగిపోగా బస్సు ఒకే సైడ్ వంగడంతో ప్రయాణికులు భయపడ్డారు సుమారు గంటసేపు బస్సును బయటకు తీయడానికి గ్రామస్తులు కష్టపడడంతో ప్రయాణికులు ఊపిరి పిలుచుకున్నారు

# సీజ్ చేసిన ట్రాక్టర్లను తీసుకెళ్లి న మార్కెట్ కమిటీ చైర్మన్ అ ను చరులు

**సిరికొండ పోలీస్ స్టేషన్ లో ఫి ర్యాదు చేసిన సిరికొండ డిప్యూ టీ రేంజ్ అధికారి చందర్ రెడ్డి**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి)



ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో ఉన్న అటవీ శాఖ కార్యాలయంలో సీజ్ చేసి ఉన్న మూడు ట్రాక్టర్లను ఇంద్ర వెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ముకాడే ఉత్తం అనుచరులు గురువారం రాత్రి తమను, త మ సిబ్బందిని బెదిరించి తీసు కెళ్లారని సిరికొండ డిప్యూటీ అ టవీ క్షేత్రాధికారి ఎం.చందర్ రె డ్డి శుక్రవారం సిరికొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భం గా ఆయన స్థానిక వి లేఖరులతో మాట్లాడుతూ సి రిచెల్మ టైగర్ జోన్ అటవీ ప్రాం తం నుంచి మొదట ఒక ట్రాక్టర్ లో ఇసుకను తీసుకు వస్తుండ గా పట్టుకొని అటవీ శాఖ కా ర్యాలయానికి తరలించామని, ఆ తర్వాత సాయంత్రం మరో రెండు ఇసుక, కాంక్రీటు ట్రాక్టర్ల ను పట్టుకొని కార్యాలయానికి తరలించామని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఇంద్రవె ల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ తన అనుచరులతో దాదాపు 300 మందితో సిరికొండ అటవీ శాఖ కార్యాలయం పై, తమ సిబ్బం దిపై దాడికి యత్నించి బూతు మాటలు తిట్టి బెదిరించి సీజ్ చేసి ఉన్న మూడు ట్రాక్టర్లను సై తం తీసుకెల్లారని అన్నారు. ఈ మేరకూ సిరికొండ పోలీస్ స్టేష న్ లో ఫిర్యాదు చేసినట్లు తెలి పారు. ఇంద్రవెల్లి కి చెందిన కొం దరు వ్యాపారులు టైగర్ జోన్ అటవీ ప్రాంతం నుంచి ఇసుక ను ప్రతిరోజు తీసుకెళుతున్నా రని అందిన సమాచారం మేర కు తమ సిబ్బందితో ప్రతీ రో జూ అటవీ ప్రాంతంలో పెట్రో లింగ్ చేస్తున్నామని, ఇందులో భాగంగా గురువారం ఇసుకను తరలిస్తుండగా రెడ్ అండ్ గా పట్టుకున్నామని రెండు ట్రాక్టర్ల లో ఇసుక ఉండగా మరో ట్రాక్ట ర్ లో కాంక్రీట్ ఉందని వీటిని వెంటనే సిరికొండ లోని అటవీ శాఖ కార్యాలయానికి తరలిం చామని పేర్కొన్నారు. అయితే వాటిని విడిచి పెట్టాలని తమ పై ఒత్తిడి తెచ్చారని, దానికి తాము నిరాకరించామని అ న్నారు. దీనికి ఆగ్రహించిన ఇం ద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ తన అనుచరులతో సిరికొండ లోని అటవీశాఖ కార్యాలయం పై దాడికి యత్నించారని, దా దాపు మూడు గంటలకు పైగా అటవీశాఖ కార్యాలయం ఎదు ట బైఠాయించి గురువారం రా త్రి ఆందోళన చేపట్టారని, పట్టు కున్న ట్రాక్టర్లను విడిచి పెట్టాల ని డిమాండ్ చేశారని, సిబ్బం దిని, తమను ఇస్టాను సారంగా బూతు మాటలు తిట్టి సిబ్బంది ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లు హీరా లాల్ , ప్రవళిక, సంతోష్, భీమ్ సింగ్, సత్తయ్య, తదితరు లపై దాడికి యత్నించి తమ విధుల కు ఆటంకం కలిగించారని ఆ యన పేర్కొన్నారు. అటవీ శా ఖ కార్యాలయం ఎదుట ఆందో ళన చేస్తున్న సమయంలో సిరి కొండ ఎస్సై పూజ తమ సిబ్బం దితో అటవీ శాఖ కార్యాలయా నికి చేరుకుని వారితో ఎంత వా రించినప్పటికీ, నచ్చచెప్పినా వినకుండా ఎస్సై సమక్షంలోనే తమను, తమ సిబ్బందిని ఇ స్టాను సారంగా భూతు మాట లు తిట్టారని, ఒకరకంగా దాడి కి యత్నించి ఘర్షణ వాతావర ణంసృష్టించారని, తమ సిబ్బం ది సంయమనం పాటించడం వల్ల ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరగలేదని అన్నారు. సీజ్ చే సిన ట్రాక్టర్లను విడుదలచేయక పోవడం వల్లనే వారు తమపై ఆగ్రహించి ఒక్క సారిగా దాదా పు 3 వందలకు పైగా జనంతో వచ్చి దాడికి యత్నించారని అ న్నారు. ఆ ట్రాక్టర్ల కు జరి మా నా చెల్లిస్తే విడుదల చేస్తామని చెప్పినా వినకుండా తమను బె దిరించి బూతు మాటలు తిడు తూ ఆ మూడు ట్రాక్టర్లను కూ డా రాత్రి కార్యాలయం ఆవర ణలో నుంచి బలవంతంగా తీ సుకెళ్లారని అన్నారు. ఈ విష యం తమ జిల్లా అధికారుల దృష్టికి తీసు కెళ్లి శుక్రవారం త మపై దాడికి యత్నించి,ట్రాక్టర్ల ను తీసుకెళ్లిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చే యాలని కోరుతూ సిరికొండ పో లీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ట్లు వారు తెలిపారు.

# అదిలాబాద్ డిసిసి అధ్యక్షుడి నియామకం కోసం కసరత్తు

**అడుగులు వేస్తున్న టిపిసిసి**
**అదిలాబాద్ డిసిసి అధ్యక్ష పద వికి లైన్ క్లియర్**
**త్వరలో ప్రకటించే అవకాశం**
**అందుకే పాత కాపులను మళ్లీ చేర్చుకున్న అధిష్టానం**
**తెరపైకి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి)

అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ క మిటీ అధ్యక్షుడి నియామకం కోసం ఆ పార్టీ అధిష్టానం కసర త్తు చేస్తోంది. ఇందుకు పార్టీ లో ఉన్న అడ్డంకులు తొలగించు కొని లైన్ క్లియర్ చేసింది. గత కొంత కాలం నుంచి జిల్లా కాంగ్రె స్ కమిటీ అధ్యక్ష పదవిని పెం డింగ్ లో పెట్టింది. డిసిసి అధ్య క్ష పదవికి సరి అయిన అభ్యర్థి లేకపోవడం వల్ల ఇంతకాలం అధిష్టానం పెండింగ్ లో పెట్టిం ది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అ న్ని జిల్లాలకు డిసీసీ పదవులు భర్తీ చేసినప్పటికీ కేవలం ఆది లాబాద్ డిసిసి ని భర్తీ చేయ కుండా పెండింగ్ లో ఉంచింది. అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమి టీ అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ ఏర్పడడం తో భర్తీ కి జాప్యం ఏర్పడినట్లు తెలుస్తోంది. మొ దట బీసీలకు లేదా మైనారి టీ లకు ఇవ్వాలని ఆ పార్టీ యో చించింది. కాంగ్రెస్ పార్టీ తెలం గాణ రాష్ట్రంలో బీసీలకు అధిక ప్రాధాన్యతనిస్తున్న తరుణంలో అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమి టీ అధ్యక్ష పదవిని సైతం బీసీ లకు ఇవ్వాలనే యోచన లో ఉ న్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జి ల్లాలో మంచిర్యాల, నిర్మల్, ఆ సిఫాబాద్ జిల్లాలకు జిల్లా కాం గ్రెస్ కమిటీ అధ్యక్ష పదవులను గతంలోని భర్తీ చేసింది. ఆది లాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని సైతం భర్తీ చే సేందుకు పలుమార్లు ప్రయ త్నించి చివరికి దానిని వాయి దా వేస్తూ వచ్చింది. జిల్లా కాం గ్రెస్ కమిటీకి అధ్యక్ష పదవి కో సం గతంలో అనేక మంది సీని యర్లు పోటాపోటీగా ప్రయ త్నించారు. ఇంకా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఈ డిసిసి అధ్యక్ష పదవిని దక్కించు కు నేందుకు ఆదిలాబాద్ కు చెంది న తెలంగాణ కిసాన్ సెల్ ప్రధా న కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మొదటి వరుసలో ఉన్నా రు. ఆ తర్వాతే గత అసెంబ్లీ ఎ న్నికల ముందే కాంగ్రెస్ పార్టీలో చేరిన కంది శ్రీనివాసరెడ్డి కూడా రెండవ వరుసలో నిలిచారు. వీ రిద్దరి మధ్య డిసిసి అధ్యక్ష పద వి కోసం పోటాపోటీ ఏర్పడిం ది. గతంలో ఏఐసీసీకార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీ పాదాస్ మున్షి ఆదిలాబాద్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశా నికి వచ్చిన నేపథ్యంలో డిసిసి అధ్యక్ష పదవి పై కసరత్తు చేశా రు. అయితే సరియైన అభ్యర్థి లేకపోవడం వల్ల అధ్యక్ష పదవి నియామకం వాయిదా వేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కొందరు సీనియర్ నాయకులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాల కు పాల్పడ్డారనే నేపంతో పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అసెం బ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసి న కాంగ్రెస్ పార్టీ మధ్యలో వారి ని పార్టీలో మళ్లీ చేర్చుకునే ప్ర యత్నం జరిగినప్పటికీ వారి చే రికను కొందరు వ్యతిరేకించడం వల్ల తిరిగి వారి చేరిక వాయి దా వేశారు.అప్పటి నుంచి డిసి సి అధ్యక్ష పదవి కోసం జిల్లాలో ఆ పార్టీకి అభ్యర్థి కరువయ్యా డు. ఉమ్మడి జిల్లాలోని నిర్మల్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు డిసిసి అధ్యక్ష పదవుల భర్తీ పూర్తి చే సినప్పటికీ అదిలాబాద్ డిసిసి ని మాత్రం పెండింగ్ లో పెట్టా రు. ప్రస్తుతం నిర్మల్ కు శ్రీహరి రావు జిల్లా అధ్యక్షునిగా కొన సాగుతుండగా, మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సతీమణి కొక్కిరాల సురేఖ కొనసాగుతు న్నారు. కొమురం భీమ్ ఆసి ఫాబాద్ జిల్లా అధ్యక్షునిగా ఎ మ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సో దరుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు కొనసాగుతున్నారు. ఈ ముగ్గురు కూడా ఒకే వెల్మ సా మాజిక వర్గానికి చెందినవారు కావడం వల్ల ఆదిలాబాద్ ను బీసీలకు లేదా మైనారిటీలకు కేటాయించాలన్నది పార్టీ అధి ష్టాన నిర్ణయం. ఆదిలాబాద్ డిసిసి పదవి కోసం రెడ్డి సామా జిక వర్గానికి చెందిన కంది శ్రీని వాసరెడ్డి, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, గోక గణేష్ రెడ్డి తదితరు లు తీవ్ర ప్రయత్నాలుజరిపారు. నిత్యం కార్యకర్తలతో నాయకు లతో కలిసి మెలిసి ఉంటూ పా ర్టీని ముందుకు తీసుకెళుతున్న సీనియర్ నాయకుడు బోరం చు శ్రీకాంత్ రెడ్డి వైపు మొదట్లో పార్టీ అధిష్టానం మొగ్గు చూపిం ది. అయితే కొందరు అడ్డుకోవ డంతో అది వాయిదా పడింది. అయితే మధ్యలో జిల్లా అధ్యక్ష పదవిని బీసీ సామాజిక వర్గా నికి చెందిన సీనియర్ నాయ కుడు భజార్ హత్నూర్ మండ ల జెడ్పిటిసి సభ్యుడు మల్లె పూల నర్సయ్యను నియమిం చే అవకాశాలు కనిపించాయి. కానీ కొందరు పార్టీలోని నాయ కులు వ్యతి రేకించడం వల్ల ఆ యన నియామకం వాయిదా పడింది. మొదట్లో డిసిసి అధ్య క్ష పదవిని ఇస్తామని నిర్ణయిం చిన అధిష్టానం చివరికి ఆయ నకు జిల్లా గ్రంథాలయ సంస్థ చై ర్మన్ పదవిని అంటగట్టింది. ఆ తర్వాత ఆదిలాబాద్ డిసిసి అ ధ్యక్ష పదవిని గిరిజనులకు ఇ వ్వాలని అధిష్టానం నిశ్చయిం చింది. జిల్లా కాంగ్రెస్ పార్టీలో గి రిజనులు అంతగా సీనియర్ నాయకులు లేకపోవడం వల్ల గిరిజనులకు ఇవ్వ లేకపోయిం ది. ప్రస్తుతం ఉన్న గిరిజన నేతలు అంతా ఇటీవలే కాంగ్రె స్ పార్టీలో చేరిన వారే.ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ సోయం బాపూరావు కు లేదా గత పార్లమెంటు ఎన్నిక ల్లో ఓటమి చవిచూసిన సుగు ణక్క కు డిసిసి పదవి ఇవ్వాల ని అప్పట్లో అధిష్టానం యోచిం చింది.అయితే వారికి ఇస్తే వ్య తిరేకత వచ్చే అవకాశాలు ఉ న్నాయని భావించి తిరిగి ఆ ప దవిని భర్తీ చేయడంలో వా యి దా వేసుకుంది. అయితే ప్రస్తు తం జిల్లా అధ్యక్ష పదవి కోసం సరైన అభ్యర్థి లేకపోవడం వల్ల ఆ పార్టీ ఇంతకాలం క సరత్తు ను జరిపింది. మైనార్టీ నుంచి లేదా బిసి సామాజిక వర్గానికి డిసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని పార్టీ అధిష్టానం ని ర్ణయించిన ట్లు తెలుస్తోంది. త్వరలో అది లాబాద్ డిసిసి పదవిని భర్తీ చేసే యోచనలో అధిష్టానం నిమగ్నమై ఉన్నట్లు స్పష్టమ వుతుంది. తెలంగాణ రాష్ట్ర ఇ న్చార్జిగా మీనాక్షి నటరాజన్ వ చ్చిన అనంతరం రాష్ట్రంలో నా మినేటెడ్ పదవులతో పాటు పార్టీ సంస్థాగత పదవులను సై తం భర్తీ చేయడంలో వేగం పెరి గింది. కొత్తగా టిపిసిసి అధ్యక్ష పదవిని బీసీ సామాజిక వర్గాని కి చెందిన మహేష్ గౌడ్ కు కే టాయించి సంస్థాగత పదవు లు అన్నింటిని భర్తీ చేయడం లో నిమగ్న మైంది. స్థానిక సం స్థలు, గ్రామ పంచాయతీ ఎన్ని కలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆ లోపే భర్తీ చేసే యువచన లో అధిష్టానం ఉన్నట్టు తెలు స్తోంది. అదిలాబాద్ డిసిసి అధ్యక్ష పదవి ఇంతకాలం ఖా ళీగా ఉండడం పట్ల పార్టీ కార్య కర్తలు, నాయకులు తీవ్ర నిరాశ నిస్పృహలను వ్యక్తం చేస్తు న్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉ న్న అన్ని జిల్లాల డిసిసి అధ్యక్ష పదవులని భర్తీ చేసిన తర్వాత నే స్థానిక సంస్థల ఎన్నికలకు వెల్లాలని అధిష్టానం నిర్ణయిం చినట్లు తెలుస్తోంది. ఆదిలాబా ద్ తో పాటు నిర్మల్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జెడ్పి చైర్మన్ పదవుల పై పార్టీ అధిష్టానం దృష్టి సారించినట్లు స్పష్టమవుతుంది. ఉమ్మడి జిల్లాలోని అన్ని జడ్పి స్థానాల ను దక్కించుకునే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోం ది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉ మ్మడి పశ్చిమ జిల్లాలో కేవలం ఒకే ఒక ఎమ్మెల్యే స్థానంను ద క్కించుకుంది. అయితే ఈసారి స్థానిక సంస్థలపై అధిష్టానం గు రిపెట్టింది. ఇందులో భాగంగానే గ తంలో పార్టీ నుంచి వెళ్లిన వారందరినీ తిరిగి పార్టీలో చే ర్చు కుంటుంది. అందరినీ సమ న్వయపరిచి డిసిసి అధ్యక్ష పదవిని నియామకం చేయ డంలో నిమగ్నం ఉన్నట్లు తెలు స్తోంది. ఈ మేరకు సీనియర్ నాయకుడైన కార్యకర్తలతో నా యకులతో కలిసిమెలిసి పార్టీ కార్యకలాపాలను ముందుకు తీసుకు వెళుతున్న బో రంచు శ్రీకాంత్ రెడ్డి వైపు మొగ్గు చూ పుతున్నట్లు తెలుస్తోంది. ఇటీ వల పార్టీలో చేర్చుకున్న వారిని కూడా మెప్పించి నట్లు తెలు స్తోంది. వారి అభిప్రాయం కూ డా తీసుకున్నట్లు సమాచారం.

## ఆరోగ్యకరమైన ఆహార పోలవాట్లను ప్రతి విద్యార్థి పాటించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి)




ఆరోగ్యకరమైన ఆహారపు అ లవాట్లను ప్రతి విద్యార్థి పాటిం చాలని, రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలని ఆ దిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. ఆరోగ్య పాఠ శాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి అదిలాబాద్ జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వి ద్యార్థులలో ఆరోగ్యకరమైన అ లవాట్లు , ప్రవర్తనలో వచ్చిన మార్పులను చాంపియన్ స్టూ డెంట్స్ తమ సందేశాల ద్వా రా, డ్రాయింగ్స్ , ఇతర ప్రదర్శ నల ద్వారా వివరించారు. వి ద్యార్థుల సృజనాత్మకతను ప రిశీలించిన కలెక్టర్ వారికి పలు ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చి, వాటిని నిత్య జీవితంలో పాటించాల్సిన అవసరాన్ని నొ క్కి చెప్పారు. అనంతరం చాం పియన్ స్టూడెంట్స్‌కి సర్టిఫికెట్లు అందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన ఉపాధ్యా యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వి ద్యార్థులు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరు లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి పాఠశాల నుండి వచ్చిన స్టూడెంట్ చాంపియన్‌లు ఆరో గ్యపరంగా ఉన్న ఆరు ముఖ్య అంశాలపై విద్యార్థులు, తల్లి దండ్రుల్లో వచ్చిన మార్పులను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంలోబాలికల పాఠశాల విద్యార్థులు "సోది చెబుతాన మ్మ సోది" అనే రూపకతతో కో యదొర వేషధారణలో ప్రదర్శన ఇవ్వగా, పెండల్ వాడ పాఠశా ల విద్యార్థులు తయారు చేసిన మాదకద్రవ్యాలు, జంక్ ఫుడ్, పోషకాహార సంబంధిత చార్ట్ కలెక్టర్ ప్రశంసించారు.కలెక్టర్ మాట్లాడుతూఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లను ప్రతి వి ద్యార్థి పాటించాలని, రక్తహీన త నివారణకు పోషకాహారం తీ సుకోవాలని, విద్యార్థులు పాఠ శాలకు వచ్చే ముందు ఇంట్లోనే టిఫిన్ చేయాలని, తినకుండా రాకూడదని, జంక్ ఫుడ్ కి బ దులుగా ఆరోగ్యకరమైన ఆహా రం తీసుకోవాలని సూచించా రు. ఆర్ బి ఎస్ కె టీమ్ ద్వారా విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు ని ర్వహించడం జరుగుతుందని, ఉపాధ్యాయుల సహకారం అ న్ని వేళల్లో కొనసాగుతుందని విద్యార్థులు తెలిపారు.కలెక్టర్ మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థు లు, తల్లిదండ్రులు, సమాజాని కి అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని తెలిపారు. ఈ విధంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా స మాజంలో మానసిక, శారీరక ఆరోగ్యంపై మార్పు రావడం జరుగుతోందని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో సమావేశం

లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)




మండలంలోని పార్పెల్లి గ్రామంలో శు క్రవారం రోజున స్థానిక ఎంపీడీవో రాథోడ్ రాధ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, మేస్త్రీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బేస్మెంట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మండలంలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్లకు 45 లక్షల రూపాయలు మంజూరీ కావడం జరిగిందని అన్నారు. నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐకెపి సంఘాల ద్వారా 35 లక్షల రూపాయలు లోన్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మొత్తం మండలంలో 80 లక్షలు ఇందిరమ్మ ఇళ్ల నిధులు మంజూరి అయినవని తెలిపారు. అనంతరం పార్ పెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ పాఠశాల ఆవరణ మొక్కలు పెట్టి వాటిని సంరక్షించినందుకు ఎంపీడీవో శాలువాతో ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అమీర్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి, ఐకెపి జిల్లా అధ్యక్షురాలు గంగామణి, ఐకేపీ సిబ్బంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, మేస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను పకడ్బందీ గా సవరించాలి

**తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్ని కల అధికారి సి సుదర్శన్ రెడ్డి**




ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి)

ఓటరు జాబితాల సవరణ పక డ్బందీగా నిర్వహించాలని తె లంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నిక ల అధికారి సి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ప్రభుత్వ ప్రత్యేక కా ర్యదర్శి, ప్రత్యేక ఓటరు జాబి తా సవరణ అంశంపై శుక్రవా రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్‌లో అదిలాబాద్ జిల్లా కలె క్టర్ రాజర్షి షా, అదనపు కలెక్ట ర్లు (రెవెన్యూ లోకల్ బాడీస్) శ్యామలాదేవి ,రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని , ఆర్డీవో స్రవం తి, తహసీల్దార్లు , కలెక్టర్ కా ర్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ త హసిల్దార్ లకు తగు సూచన లు సలహాలు చేశారు. బిఎల్ఓ లుగా పనిచేస్తున్న సంబంధిత ఉద్యోగులు తక్షణమే చురుగ్గా పాల్గొనాలని, తహశీల్దార్ కా ర్యాలయాల వద్ద ఈ నెల 24 వరకు కొనసాగే ఓటరు జాబి తా ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశా రు. అంతకుముందు అనుభ వాన్ని పరిగణనలోకి తీసుకొని విధులు నిర్వహించాలని, జి ల్లా కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్య ఎన్నిక ల అధికారి సుదర్శన్ రెడ్డి మా ట్లాడుతూ 2002, 2025 ఓట రు జాబితాల సరిపోల్చే కార్య క్రమాన్ని పకడ్బందీగా నిర్వహిం చాలని తెలిపారు. ఓటర్ల జాబి తాల మధ్య విశ్లేషణ, మ్యాచిం గ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమం గా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరి శీలనను వ్యవస్థీకృతంగా నిర్వ హించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనగుణంగా నిర్దే శాలు ఇవ్వడం జరిగిందని తెలి పారు. కేటగిరీ ఎబిసిడి ల వా రిగా నిర్వహించాలని,ఈ నెల 24 వ తేదీ లోగా ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూ పొందించాలని తెలిపారు. నిర్దే శిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.

## అదనపు ఎస్పీగా పదోన్నతి పొందిన ఉట్నూర్ ఎఎస్పి కాజ ల్ సింగ్ ఐపీఎస్

**భుజస్కందాలపై సింహ తలా టం చిహ్నాన్ని అలంకరించి అభినందనలు**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి)



ఉట్నూర్ ఏఎస్పి గా ఉన్నటు వంటి కాజల్ సింగ్ ఐపీఎస్ కి గురువారం అదనపు ఎస్పీగా పదోన్నతి రాగా శు క్రవారం ని ర్వహించిన నెల వారి నేర సమీ క్ష సమావేశంలో సిబ్బంది సమ క్షంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్ ఉట్నూర్ ఏఎస్పీ నుండి అదనపు ఎస్పీగా పదో న్నతి పొందిన కాజల్ సింగ్ ఐపీఎస్ కి పదోన్నతి శు భాకాం క్షలు తెలియజేస్తూ, భుజస్కం దాలపై సింహ తలాటం చిహ్నా న్ని అలంకరించి అభినందన లు తెలియజేశారు. సిబ్బంది కరతాల ధ్వనుల నడుమ నూ తనంగా పదోన్నతి పొందిన ఉ ట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డిఎస్పీలు పోతారం శ్రీనివా స్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

## అన్ని ఏరియాలలో బీసీ, ఓబిసి అసోసియేషన్ ను పటిష్టం చేయడమే ముఖ్య లక్ష్యం

**సింగరేణి బీసీ అండ్ ఓబీసీ ప్రెసిడెంట్ ఏ నాగేశ్వరరావు**

మంచిర్యాల, 19, సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి ):



సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో బీసీ, ఓబిసి అసోసియేషన్ ను పటిష్టం చేయడమే ముఖ్య లక్ష్యం అని సింగరేణి బీసీ అండ్ ఓబీసీ ప్రెసిడెంట్ ఏ నాగేశ్వర రావు అన్నారు. బీసీల గురించి, కంపెనీ అభివృద్ధి కోసం అసోసియేషన్ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఆర్ జీ -1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత కుమారును సింగరేణి బిసి మరియు ఓ బి సి అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు .బీసీ అండ్ ఓబీసీ పలు సమస్యల పైన అలాగే రోస్టర్ విధానం పైన ప్రమోషన్ పాలసీల పైన అన్ని వివరాలను, బీసీలు ఎదుర్కొనే సమస్యల గురించి కూలంకషంగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ అండ్ ఓబీసీ ప్రెసిడెంట్ ఏ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమేష్, ఆర్ జీవన్ బిసి ప్రెసిడెంట్ బాబురావు, ప్రధాన కార్యదర్శి బత్తుల పోచం, కేంద్ర నాయకులు నరేందర్, కె వి ప్రకాష్, పేరం రమేష్, బత్తుల రమేష్, నర్సింగ రావ్, బ్రాంచ్ కార్యదర్శి గణపతి, దామోదర్, పుట్టా రమేష్, కుమారస్వామి, నూనె శ్రీనివాస్, బిసి, ఓబిసి నాయకులు పాల్గొన్నారు